19 నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

విలేకరుల సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మార్చి 13: పరిగి పట్టణంలోని బాలాజీనగర్‌లో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19, 20, 21 తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని చెప్పారు. బ్రహ్మోత్సవాలలో పరిగి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారథి, మాజీ జడ్పీటీసీ ఎస్పీ బాబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు లాల్‌కృష్ణప్రసాద్, కడుమూరి ఆనందం, అశోక్, పాలాది శ్రీనివాస్, కడుమూరి శ్రీనివాస్, చిన్న నర్సింహులు, ఆంజనేయులు, రాజపుల్లారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బషీరాబాద్, మార్చి 13 : వేసవి కాలంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బషీరాబాద్ ఎంపీడీవో రాఘవులు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. మురుగు కాల్వలు వారానికోసారి శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రమేశ్, ఉపాధి హామీ ఏపీవో శారద, టీఏ నర్సింహారెడ్డి, కార్యదర్శులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

మసీదుల వద్ద సౌకర్యాలు కల్పించండి

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వికారాబాద్, మార్చి 13 : రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైన సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని మసీదుల దగ్గర పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సదుపాయం కల్పించాలని బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ మంజులకు ముస్లిం నాయకులు వినతి పత్రం అందజేశారు. చైర్ పర్సన్‌ను కలిసిన వారిలో కో ఆప్షన్ సభ్యుడు, ఎర్రవల్లి జాఫర్, వికారాబాద్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ సర్ఫరాజ్, పట్టణ మైనార్టీ ప్రెసిడెంట్ హాజీ పాషా, పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఫరూక్, వికారాబాద్ టౌన్ జనరల్ సెక్రెటరీ ముస్తాక్, కొత్తగడి ఉస్మాన్, జహంగీర్, మహమ్మద్, లాల్ మహమ్మద్, జిలాని, ఖలీద్, మౌలానా తదితరులు ఉన్నారు.

డీఎఫ్‌వోను కలిసిన అటవీ శాఖ అధికారులు

వికారాబాద్, మార్చి 13 : వికారాబాద్ జిల్లా జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎఫ్ఎస్‌వో ఎస్‌కే ఫరీద్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌బీవో మల్లప్ప, ప్రధాన కార్యదర్శి గాఎఫ్ఎస్‌వో వెంకటలక్ష్మీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎఫ్ఎస్‌వో సాయికుమార్, జాయింట్ సెక్రటరీ ఎఫ్‌బీవో రవి, కోశాధికారిగా, కార్తీక్‌రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్‌ను ఎన్నికైన సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

మూడు దుకాణాల్లో చోరీ..

వికారాబాద్, మార్చి 13: వికారాబాద్ పట్టణంలో మూడు దుకాణాల్లో చోరీ జరిగింది. వికారాబాద్ సీఐ నాగరాజు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని రెండు ల్యాబ్‌లు, ఒక కిరాణ షాపులో మంగళవారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. కిరాణా షాపు తలుపులు విరగొట్టి దొంగలు నగదును తీసుకెళ్లారు. మూడు దుకాణాల్లో దాదాపు రూ.9వేలు పోయినట్లు పోలీసులు తెలిపారు. షాపు యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలపై అవగాహనకు మాక్ పోలింగ్

బొంరాస్‌పేట, మార్చి 13 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియ ఎంతో ముఖ్యమైనది. ఎన్నికల్లో ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. మెజార్టీ సాధించిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఐదేళ్లు అధికారంలో ఉంటుంది. ఇదంతా పాఠ్య పుస్తకాలలో ఉంటుంది.అయితే దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బుధవారం మండలంలోని చౌదర్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం, పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం, సరైన వివరాలు లేని నామినేషన్లను తిరస్కరించడం, గడువులోగా ఉపసంహరించుకోవడం, పోలింగ్ తేదీ రోజు ఓటింగ్ నిర్వహణ, ఓటింగ్‌లో ఓటర్లు పాల్గొనే విధానం, పోలింగ్ ఏజంట్లు, ఓట్ల లెక్కింపు, ఎన్నికల విధుల్లో పోలీసుల బందోబస్తు, గెలుపొందిన అభ్యర్థులను విజేతలుగా ప్రకటించడం వంటి వాటిని విద్యార్థులతో ప్రత్యక్షంగా చేయించి వారికి అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమైనవని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీహరిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న విద్యార్థులు. ఓట్లు లెక్కిస్తున్న ఉపాధ్యాయులు

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

వికారాబాద్, మార్చి 13 : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మోమిన్‌పేట మండల పశువైద్యాధికారిని గీత తెలిపారు. బుధవారం మోమిన్‌పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో 298 పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను ఈ నెల 30 వరకు ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గాలికుంటు సోకితే పశువులకు గిట్టల మధ్యలో పుండ్లు ఏర్పడి నడువడానికి రాదన్నారు. నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయడానికి ఇబ్బంది పడుతాయని, ఈ వ్యాధి ఒక పశువు నుంచి మరో పశువుకు సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుందని, ప్రమాదకరమైన వ్యాధి అన్నారు. పశువైద్య సిబ్బంది వచ్చిన సమయంలో కచ్చితంగా పశువులకు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారులు శివరామహరి, మౌనేశ్వర్, మైత్రి తదితరులు ఉన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

మర్పల్లి, మార్చి 13: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని హెచ్ఎం శ్రీశైలం విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యయులు పాల్గొన్నారు

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేస్తున్న నాయకులు

పెద్దేముల్, మార్చి 13 : మండలంలోని ఆయా పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులను పోత్రహించడంలో భాగంగా వార్షిక పరీక్షల్లో మండల స్థాయిలో మొదటి, రెండో స్థానంలో నిలిచే అభ్యర్థులకు రూ.21వేలు, రూ.11వేల నగదును అందజేస్తానని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు లొంక నర్సింహులు తెలిపారు. బుధవారం తట్టేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష రాసేందుకు అవసరమయ్యే అన్ని రకాల కిట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో తట్టేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, నాయకుడు గోపాల్, హెచ్ఎం మురళీమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కాడు..

వికారాబాద్, మార్చి 13 : మద్యం మత్తులో ఓ వ్యక్తి బుధవారం రాత్రి విద్యుత్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు. వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కాడు. స్థానికులు పోలీసులకు, అగ్ని మాపక సిబ్బంది కి సమాచారం ఇచ్చారు. వారు వచ్చి స్తంభం ఎక్కిన వ్యక్తిని క్షేమంగా కిం దకు పంపారు. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో ఉండటంతో పూర్తి వివరాలు చెప్పలేదు.

130 మందికి జైపూర్, కెలిఫర్ కాళ్ల అమరిక

జైపూర్, కెలిఫర్ కాళ్లను తొడగిస్తున్న వైద్య సిబ్బంది

తాండూరు, మార్చి 13: మార్వాడి యువమంచ్ తాండూరు శాఖ, ఆర్‌బీవోఎల్ ఆధ్వర్యంలో బుధవారం నాటికి 130 మందికి పూర్తి ఉచిత జైపూర్, కెలిఫర్ కాళ్లు, చేతులు అమర్చినట్లు మార్వాడీ యువ మంచ్ ప్రతినిధి మన్‌మోహన్‌సార్డా తెలిపారు. మరికొంత మందికి కొలతలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం క్యాంపు ముగుస్తుందన్నారు. సమాజ సేవలో భాగంగా దివ్యాంగుల కోసం ఈ క్యాంపును చేపట్టినట్లు తెలిపారు. ఇందుకు సహకరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. రూ.వేలల్లో ఖర్చు పెట్టి తమకు కాళ్లు, చేతులు ఇచ్చిన మార్వాడి యువమంచ్, ఆర్‌బీవోఎల్ ప్రతినిధులకు పలువురు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

వికారాబాద్ ఆర్డీవోగా సీహెచ్. మధుసూదన్

వికారాబాద్, మార్చి 13 : వికారాబాద్ ఆర్డీవోగా సీహెచ్.మధుసూదన్ బదిలీ పై వచ్చారు. పెద్దపల్లిలో ఆర్డీవోగా పని చేసిన ఆయన వికారాబాద్ ఆర్డీవోగా నియమితులయ్యారు. ఇక్కడ ఆర్డీవోగా పని చేసిన విజయకుమారి ఏటూరు నాగారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

నేడు కంటి వైద్య శిబిరం

బొంరాస్‌పేట, మార్చి 13 : కొడంగల్ ప్రభుత్వ దవాఖానా ఆవరణలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అసిస్టెంట్ హరినాథ్ నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకు రావాలని ఆయన కోరారు.

వ్యాపారం సాగడం లేదని వ్యక్తి ఆత్మహత్య

పరిగి టౌన్, మార్చి 13 : వ్యాపారం సాగడం లేదని, మద్యానికి బానిసై ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బుధవారం హైదరాబాద్-బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారిపై జరిగింది. ఎస్సై సంతోశ్‌కుమార్ కథనం ప్రకారం పరిగి మున్సిపల్ పరిధిలోని నాయికోటి వాడకు చెందిన కుర్వ చిన్న నర్సింహులు (48) వృత్తి రీత్యా గొంగళ్ల వ్యాపారం చేసేవాడు. గొంగళ్లు కొనుగొలు చేసేందుకు అప్పులు చేశాడు. సరైన వ్యాపారం లేకపోవడంతో మద్యానికి బానిసై ఉరేసుకున్నాడు. భార్య సత్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

బొంరాస్‌పేట, మార్చి 13 : మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయుల మెప్పు పొందారు. ఉపాధ్యాయ విద్యార్థులను హెచ్ఎం భూదేవి, ఉపాధ్యాయురాలు సత్యవతి అభినందించారు.

న్యాయవాదుల రక్షణ చట్టం రూపొందించాలని..

15న రిలే నిరాహార దీక్ష

నాంపల్లి కోర్టులు, మార్చి 13 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ న్యాయవాదుల సురక్షాసమితి ఆధ్వర్యంలో ఈ నెల 15న (శనివారం) ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అధ్యక్షులు అశోక్‌కుమార్ ముంబా ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, తక్షణమే ప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేస్తూ.. రిలే నిరాహార దీక్షను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదే విధంగా 41-ఏ సీఆర్‌పీసీని రద్దచేసి, నిందితులను కోర్టు ఎదుట హాజరుపర్చి పోలీసు అధికారులు రిమాండ్‌కు తరలించాలని విన్నవించారు. ప్రధానంగా న్యాయవాదుల సంక్షేమ నిధికి ప్రతి ఏటా రూ. 100 కోట్లు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.5వేల ఉపకార వేతనాన్ని చెల్లించాలని, న్యాయవాదులకు ఇండ్లను మంజూరు చేయాలనే ప్రధాన డిమాండ్లతో శనివారం రిలే నిరాహార దీక్షను చేపట్టనున్నట్లు వివరించారు. అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొనాలని సూచించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షను నిర్వహిస్తామన్నారు. సమితి సభ్యులు సత్యనారాయణ (వీపీ), హైమద్ మూన్ (ప్రధాన కార్యదర్శి), బాదే దేవేందర్ (కోశాధికారి), రాకేశ్ కులకర్ణి, ఇతర ఎగ్జిక్యూటిక్ సభ్యులు రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజలపై ఎల్ ఆర్ఎస్ భారం తగ్గించాలి

దోమ,మార్చ్ 13 : ప్లాట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలపై ఎల్ఆర్ఎస్ భారం తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రియల్టర్లు వెంచర్లు తయారు చేసి ప్లాట్లను విక్రయిస్తున్నా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తారని తెలిపారు. ఆ సమయంలో ఇవేమి తెలియక ప్లాట్లను కొన్న ప్రజలు మాత్రం జరిమానాలు చెల్లించాల్సి రావడం శోచనీయమన్నారు. ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రూ.లక్షల్లో చెల్లించాల్సి వస్తుందని, ఎల్ఆర్ఎస్ విధివిధానాల్లో మార్పులు తీసుకొచ్చేలా కార్యాచరణ చేపట్టాలని కోరారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కొడంగల్, మార్చి 13: ఆర్యవైశ్యుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం శివకుమార్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల్లో కూడా పేదలు ఉన్నారని గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, నందారం ప్రశాంత్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రేపు ఆరె మైసమ్మ జాతర మహోత్సవం

ఉత్సవాలకు ముస్తాబైన ఆరె మైసమ్మ మాత దేవాలయం

పెద్దేముల్, మార్చి 13 : మండల పరిధిలోని మారేపల్లి గేటు సమీపంలో వెలిసిన ఆరె మైసమ్మ మాత జాతర మహోత్సవాలను ఈ నెల 15న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ భూపతి ప్రతాప్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఉదయం అభిషేకం, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, సాయంత్రం బోనాలు, పోతురాజుల విన్యాసాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులకు ప్యాడ్‌లను అందజేస్తున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్, మార్చి 13: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీబాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదో తరగతి.. ఉన్నత చదువులకు ఓ తొలిమెట్టు అని, ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు చదువులపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సంయుక్త కార్యదర్శి జయతీర్థాచారి, కోశాధికారి అంబాదాస్‌రావు, కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రాంరెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెద్దేముల్, మార్చి 13 : మండల పరిధిలోని ఇందూర్ గ్రామంలోని 1, 2వ వార్డుల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం గ్రామ పెద్దలు ఎం.నరేందర్, బందెయ్య గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, ఇస్మాయిల్, వెంకట్, రాములు, అమ్ము, సునీల్, దశరథ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎకరంలోపు బహుళ అంతస్తులకు

అనుమతులు

మూడు నెలల తర్వాత పునరుద్ధరణ

సిటీబ్యూరో, మార్చి 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ మహానగరంలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ప్రధానంగా బహుళ అంతస్తులకు అనుమతులను పూర్తిగా నిలిపివేయడంతో బిల్డర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారం రోజుల కిందట' నిర్మాణ రంగం కుదేల్- ప్రభుత్వం మారగానే నిలిచిన బడా నిర్మాణాల అనుమతులు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో వచ్చిన వార్తా కథనానికి సర్కారు స్పందించింది. ఎకరం లోపు ఉన్న స్థలంలో బహుళ అంతస్తులను నిర్మించేందుకు వచ్చిన అనుమతులను మంజూరుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా భవన నిర్మాణాలు జరిగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాల అనుమతులను ఆయా శాఖల అధికారులు పునరుద్ధరించారు. దేశ రియల్ రంగంలో హైదరాబాద్ ముందు వరుసలో ఉండేది. గత కేసీఆర్ ప్రభుత్వం స్వతరమే భవన నిర్మాణ అనుమతులను ఇచ్చేందుకు టీఎస్‌బీ పాస్ ను తీసుకొచ్చింది. ఈ పాలసీతో ఎంతో పారదర్శకంగా, వేగంగా నిర్మాణ అనుమతులు వచ్చేవి. డిసెంబర్ నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు రావడంతోనే ఎంఎస్‌బీ (మల్టీ స్టోర్డ్ బిల్డింగ్) కేటగిరీలో ఇచ్చే అనుమతులు మూడు నెలలుగా నిలిచిపోయా యి. దీంతో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న బిల్డర్లు ఎదురు చూస్తున్నారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీల్లో ఉన్నతాధికారులు మారినా... ప్రభుత్వం ఆయా శాఖల్లోని కీలక అంశాలపై సమీక్షలు చేసినా, భవన నిర్మాణం అనుమతుల విషయాన్ని పక్కన పెట్టారు. ఈ నేపథ్యంలోనే నమస్తే కథనానికి స్పందించి..సర్కారు అనుమతులను పునరుద్ధరణ చేయడంపై బిల్డర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే ఎఫెక్ట్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MANDELA BALAWANTH REDDY, S/o. Mandela Bal Reddy, R/o. H.No. 1-114, Gandi Cheruvu, Koheda, Abdullapurmet (M), R.R. Dist-501 511, T.S. My Daughter Original Name is M.LAXMI PRASANNA. Now I intend to Change My Daughter Name as MANDELA YASHASHWINI as per his/her JANMA NAKSHATHRA.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్రియలతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! రంగారెడ్డి జిల్లా, జిల్లెడ్ చౌదరిగూడ మండలము, తూంపల్లి గ్రామ శివారులో సర్వే నం. 14/5 (ఎ.0.29), సర్వే నం. 71/ఆ (ఎ. 04-05గుం)ల వ్యవసాయ భూమి కి.శే ఎరువ పరందాములు తండ్రి నర్సప్ప @ నర్సయ్య పై కలదు. ఈ వారసత్వ ఆస్తిని వారి వారసులు శ్రీమతి తాడూరి ప్రభావతి, శ్రీమతి ఎరవ జగదాంబ, శ్రీమతి ఎరువ గోపుదేవి, కోకిల అనురాధ మరియు ఎరువ చంద్రశేఖర్‌ల వాటాల ప్రకారం సంబంధిత రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో వారి వారి పేర్ల పై ఆస్తి మార్పిడి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు కాని ఎరువ చంద్ర శేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా అందుబాటులో లేని కారణంగా అతని వాటాను వారి కుమారుడు సాయి దీక్షిత్, కుమార్తె గాయత్రిలపై రిజిస్ట్రేషన్ చేయాలని స్లాట్ బుక్ చేయటం జరిగింది.

కావున తన వాటా మార్పిడి పట్ల ఎరువ చంద్రశేఖర్‌కు ఎలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు గాని ఉన్నచో ఈ క్రింద తెలిపిన చిరునామాకు వారం (7) రోజులలో సంప్రదించగలరు. లేనిచో వారం తరువాత ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి తగు వాటాల ప్రకారం పై వారసత్వ ఆస్తిని రిజిస్టర్ చేసుకోబడును ఆపై వచ్చిన అభ్యంతరాలు చెల్లనేరవని తెలియపరచనైనది.

ఇట్లు: **కందూరి మనోహర్ రెడ్డి**, అడ్వకేటు, షాద్‌నగర్, ఫోన్ నం. 9866638733

తేది: 14.03.2024

పర్యావరణం కోసం సైకిల్ యాత్ర

సిటీబ్యూరో, మార్చి 13(నమస్తే తెలంగాణ): పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పించడమే లక్ష్యంగా మిజోరాంకు చెందిన యువకుడు సైకిల్‌పై దేశయాత్రకు బయలుదేరారు. కార్బన్ ఫుట్ ప్రింటింగ్ తగ్గించాలని, వాయు కాలుష్య తీవ్రతను తగ్గించాలంటూ అవగాహన కల్పిస్తుండగా, హైదరాబాద్ చేరుకున్న సైక్లిస్ట్ వాన్‌లాల్లాజూలా వర్డేకు పర్యావరణ నియంత్రణ మండలి ఘనంగా స్వాగతం పలికింది. హబ్సిగూడలోని జ్ఞాన్ భారతి పాఠశాలలో ఆయనకు స్వాగతం పలుకుతూ పర్యావరణ ప్రాముఖ్యత, దేశవాళీ సైకిల్ యాత్ర ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వర్డే వివరించారు. రైడ్ టూ క్లీన్ ఎయిర్ కార్యక్రమాన్ని జనవరిలో ప్రారంభించి వాయుకాలుష్యం నియంత్రణపై పౌర సమాజానికి అవగాహన కల్పించడమే యాత్ర ప్రధాన ఉద్దేశమన్నారు. పర్యావరణహితమైన రవాణా సదుపాయాలను వినియోగించాలని, ప్లాస్టిక్, కర్బన్ రహిత వాతావరణమే తన లక్ష్యమన్నారు. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ సైంటిస్ట్ డా. జీ ప్రసన్న కుమార్ వర్డేను ఘనంగా సన్మానించారు.

సైక్లిస్ట్ వాన్‌లాల్లాజూలా వర్డేను సన్మానిస్తున్న సీనియర్ సైంటిస్ట్ డా. జీ ప్రసన్న కుమార్

డబ్ల్యూటీఐటీసీ బృందం పర్యటన

వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) బృందం ఆఫ్రికా ఖండంలోని కింగ్‌డమ్ ఆఫ్ ఈశ్వతిని దేశంలో పర్యటించింది. ఈ సందర్భంగా డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మక్తల మాట్లాడుతూ ఐటీ రంగంలో ఎంతో ముందంజలో ఉన్న తెలుగు వారి నైపుణ్యాల ను వినియోగించుకునేందుకు కింగ్‌డమ్ ఆఫ్ ఈశ్వతిని రాజు ఈశ్వతి 3, యువ